


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

08 పేజీలు | శనివారం 28 అక్టోబర్ 2023 | www.navatelangana.com

కూసుకుంట్లకు...
అసమ్మతి సెగ



- ఒంటెద్దు పోకడే కారణం
- ఓడించడమే లక్ష్యమంటున్న అసమ్మతి వాదులు

మునుగోడు బీఆర్ఎస్‌లో తీవ్రస్థాయిలో అసమ్మతి గళాలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి,పార్టీ కార్యక్రమాలు చేపడుతూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమను అగౌరపరుస్తున్నారని పలువురు అసమ్మతి వాదులు, ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏకపక్ష ధోరణి తమకు నచ్చడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడించడమే తమ లక్ష్యమన్నట్టుగా అసమతినేతలు పావులు కలుపుతున్నారు. గురువారం మునుగోడులో ప్రజా ఆశీర్వాద సభ పేరుతో నిర్వహించిన సీఎం సభకు అసమ్మతి నేతలు ఎవరు హాజరు కాకపోవడం గమనార్హం.

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

సీఎస్‌లో...



అభివృద్ధిపథంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం

- 'నవతెలంగాణ'తో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

50ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగన్నరేండ్లలో చేసి చూపించా. నా కుటుంబసభ్యులకు కూడా సరైన సమయం వెచ్చించలేకపోయా. రోజుకు 18 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమ చేశాను అని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేక ఇంటర్వూలో మాట్లాడారు.

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీఎస్‌లో...

ఒక్క ఛాన్స్ ఇవ్వండి

నాయకునిగా కాదు సేవకునిగా పనిచేస్తా



- ఆరు గ్యారెంటీలు ప్రజలకు అభయం లాంటివి
- రెండుసార్లు సునీతమ్మను గెలిపిస్తే అభివృద్ధి ఏది
- కేసీఆర్ మాటలు బూటకం
- ఆలేరుకు కాళేశ్వరం సాగునీరు హామీ ఏమైంది
- ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఒక్కసారి తనకు అవకాశం కల్పిస్తే నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేసి ఈ ప్రాంత రుణం తీర్చుకుంటానని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.2023సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆయన నవ తెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే ...

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

8లో...

సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

నవతెలంగాణ- దేవరకొండ

ఈనెల 31న సీఎం కేసీఆర్ దేవరకొండకు వస్తున్న సందర్భంగా సభకు ఏర్పాట్లు చేస్తున్న పనులను జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ ,ఎస్పీ కే.అపూర్వరావు శుక్రవారం పరిశీలించారు. దేవరకొండ పట్టణంలోని ముదిగొండ రోడ్డులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సమీపంలో సభ వేదిక, దాని పక్కనే హెలిప్యాడ్, ఇతర ఏర్పాట్ల పనులను పరిశీలించి, తగు సూచనలు చేశారు. కేసీఆర్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున వాహనాలలో తరలివస్తున్నందున వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ ను కూడా ఏర్పాటు చేశారు. బందోబస్తు చర్యలపై స్థానిక అధికారులతో సమీక్షించి, ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు .అనంతరం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. వారి వెంట ఆర్డీవో శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, ఆర్ అండ్ బి ఈ ఈ నరేందర్, డీఈఈ భాస్కర్ , సీఐలు నాగభూషణం రావు, సురేష్, రాఘవేందర్ రెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



రాజగోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



బీఆర్ఎస్ హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత**

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను కాపీ కొట్టి మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు బీఆర్ఎస్ ప్రకటించడం మేనిఫెస్టోను నమ్మే పరిస్థితుల్లో రాష్ట్రంలోని ప్రజలు లేరు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూన్నా కైలాస నేత అన్నారు. శుక్రవారం మునుగోడు మండల కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రశ్నించే గొంతుగా పనిచేసిన బడుగు బలహీన వర్గాలకు చెందిన తమకు అధిష్టానం ఎమ్మెల్యే అవకాశం ఇవ్వాలని ప్రాధేయపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం ప్రతి పార్లమెంటు పరిధిలో రెండు సీట్లను బీసీలకు కేటాయిస్తామని ప్రకటించి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 సీట్లకు గాను ఒకే సీటు బీసీలకు కేటాయించారు రెండో సీటు తమకు కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీకి కానుకగా అందిస్తానని ధీమా వ్యక్తం చేశారు . కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయాలని లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్



అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీసీ కోటలో తనకు మునుగోడు ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరారు . ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారగొని అంజయ్య,బోయపర్తి లింగయ్య, పన్నాల లింగయ్య యాదవ్,బట్టు జగన్ యాదవ్,బట్టు శ్రీనివాస్ యాదవ్,ఇటుకలపాటి మధు,ఆరేళ్ల సైదులు,కాటం వెంకన్న,దొమ్మాటి హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

పన్నెండు స్థానాలు గెలవడం ఖాయం

- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేణుగోపాల్**

నవతెలంగాణ-మాడుగులపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ,జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. మాడుగులపల్లి మండలానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ నీ వీడి బీఆర్ఎస్ పార్టీలో 1450 మంది చేరారని తప్పుడు వార్తలు రాయిస్తున్నారన్నారు. అసత్య ప్రచారాలను ప్రజలు ఎవ్వరు నమ్మేటట్టు లేరన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నవంబర్ 3న లోపు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన



రైతుభందు ,రైతుభీమ, గృహలక్ష్మి, బీసీబందు, ధళితబందు ఇవ్వాలని వ్యాఖ్యానించిన మాటలను వక్రీకరించి హరీశ్‌రావు,కేటీఆర్ మాట్లాడిన మాటలు సరైనవి కావని మీరు మాట్లాడేతీరు మార్చుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి దిష్టి బొమ్మలను తగలబెట్టడాన్ని ఖండిస్తున్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పుల్లెంల నర్సింహ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న,అర్రురి నరేష్,కంకణాల పింగల్ రెడ్డి,ఎండీ షఫీక్,కట్ట శశిధర్ రెడ్డి,తులసి రెడ్డి, ప్రసాద్,కట్ట సిద్ధార్ధ రెడ్డి,ప్రసాద్,బక్కయ్య, మంత్రాల వెంకట్ రెడ్డి,కట్టా వెంకట్ రెడ్డి,సతీష్,నాగి రెడ్డి,పుట్ట రాజయ్య,మోహన్ తదతరులు పాల్గొన్నారు.

మార్పు చేసి చూపించాను ..మళ్లీ ఆశీర్వదించండి

- **ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తొమ్మిదవ రోజు బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ శాసనసభ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి 34, 35,36, వార్డు లలో ఇంటింటి ప్రచారంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేను 365 రోజులు ప్రజల మధ్యనే ఉన్న. కాంగ్రెస్ నాయకుడు 365 రోజులు హైదరాబాద్ లో ఏసీ రూముల్లో ఉన్నాడు. నేను ప్రజలను నమ్ముకుంటే ఆయన నాయకులను అంగడి సరుకు చేశాడని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గంలో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి కావడానికి మరో రెండు



సంవత్సరాలు పడుతుంది. మరిన్ని నిధులు అవసరం అవుతాయి. ఎన్నో కొత్త పనులు చేపట్టవలసివుంది. ఇందుకు మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ఇవన్నీ సాధ్యమైతాయని అందుకే కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీలో కొత్తగా చేరిన35 వ వార్డు కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి వెంకన్న, తరాల యాదగిరి, చక్రవర్తి రాజేందర్, 36 వ వార్డు ఇంచార్జ్ సింగిరికొండ శివశంకర్, 34వ వార్డ్ ఇంచార్జ్ శ్యాంసుందర్, దోనాల నాగార్జున రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం పిల్లల భవిష్యత్తును ఆగం చేయకండి.

అమ్మలారా రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది...

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

పది సంవత్సరాలుగా చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇంటిలో ఒకరికి పింఛన్ ఇచ్చి పిల్లల భవిష్యత్తును ఆగం చేయకండి అమ్మలారా అంటూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి వేడుకున్నారు .శుక్రవారం మండలంలోని కిష్టాపురం ,ఇప్పర్తి, కచలాపురం , కోతులారం తదితర గ్రామాలలో ప్రజా చేతన యాత్ర చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల కుప్పలుగా తయారు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమాజీ



ఎంపీపీ పోలగోని సత్యం,నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి,కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుపాల్వాయి చెన్నారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మేక ప్రదీప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, బొమ్మగాని అనిల్ యాసరాని దినేష్, జెగిని లింగారెడ్డి సురిగి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- **మునుగోడు ఎన్నికల అధికారి దామోదర్ రావు**

నవతెలంగాణ - చండూరు

అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలని మునుగోడు ఎన్నికల అధికారి, ఆర్వో దామోదర్ రావు అన్నారు. శుక్రవారం స్థానిక మర్యానికేతన్ స్కూల్లో పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై నిర్వహించిన శిక్షణా కేంద్రంలో ఆయనమాట్లాడారు పోలింగ్ రోజున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ



అవగాహన ఉండటం చాలా కీలకమన్నారు.గత ఎన్నికల సమయంలో ఎదురైన సమస్యలు, అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవి పునరావృతం కాకుండా వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై చర్చించాలనానరు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎలక్షన్ డ్యూటీ దీపక్ ,జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు, ప్రిసైడింగ్ అధికారులు, సహయ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తాను కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణ శివారులోని తన వ్యవసాయ క్షేత్రంలో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని చిట్యాల మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై అభిమానంతో భారీగా వచ్చిన అభిమానులకు, నేతలకు ,కార్యకర్తలకు గుత్తా సుఖేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పార్టీ నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి ,జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి ,జిట్ట చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని 6వ, 16వ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మట్టిపల్లి కవిత వీరు, పల్లె విజయ్, ఘర్షకోటి సైదులు, దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైద పరమేశం, నాయకులు పెండం సదానందం, చెరుకు వీరయ్య, జాఫర్, అశోక్, మండలం సతీష్, కరుణాకర్, జిల్లా కళ్యాణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని ఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ 30 కుటుంబాల వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు పాలుట్ల బాబయ్య,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, పాక్స్ చైర్మన్ జేర్రిపోతుల రాములుగౌడ్, గ్రామ ఉప సర్పంచ్ మంజుల భిక్షంగౌడ్, వార్డు సభ్యుడు మేడి సుందర్, గ్రామశాఖ అధ్యక్షుడు టి.సీతారాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు అన్నదానం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్‌కు చెందిన తాటి లక్ష్మీనారాయణ పుట్టినరోజును సందర్భంగా నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష్మీనారాయణ సతీమణి సత్యవతి కుమారుడు తకుధర్ సహకారంతో తాటికల్ శివారులోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్పర్సన్ రావిరాల అశోక, డిస్టిక్ కమిటీ చైర్మన్ గుమ్ముల రామ్మోహన్ రావు, యానాల రజనీకాంత్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అండం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సూర్యాపేట
శనివారం | అక్టోబర్ 28,2023 | www.navatelangana.com
3

బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారుల దాడులు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలోని మద్దిరాల, తుంగతుర్తి, నూతనకల్, నాగారం మండలాల్లో శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నూతనకల్ మండలంలోని కొత్తతండ,భాగ్యతండా,దిర్శనపల్లి తండ,బిక్కుమల్ల గ్రామాలలో రైడింగ్ నిర్వహించి 5లీటర్ల సారా,50 కేజీల నల్ల బెల్లం, 500 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పసునూరు, వెంపటి గ్రామాలలో బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించి 10లీటర్ల మద్యం, 5.8 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు ముగ్గురిని నూతనకల్ తాసిల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ బాలాజీ నాయక్, ఎస్సైలు మూర్తి, గణేష్, తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్‌లను ఓడించండి



నవతెలంగాణ-తిరుమలగిరి

రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు.శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ నిన్న ప్రకటించిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలను అధికారంలో ఉండి ఇన్ని రోజులు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గత వాగ్దానాలను అమలు చేయని ఆయన కొత్త హామీలను అమలు చేస్తామంటే ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు.దళిత,గిరిజనులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పేదలకు గృహలక్ష్మి ఇండ్లు, కేజీ టు పీజీ ఉచిత విద్య, గిరిజనులందరికీ పోడు భూమికి పట్టాలు, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, 57 ఏండ్లు నిండిన వారికి పింఛన్, గొర్రెల మేకల పెంపకందారులకు గొర్రెల పంపిణీ, బీసీ రుణాలు, మైనార్టీ రుణాలు, పూర్తిస్థాయిలో రైతుల రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, రైతాంగానికి ఉచితంగా ఎరువుల పంపిణీ, రైతులకు పంట నష్టపరిహారం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వంటి హామీలను నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారో సమాధానం చెప్పాలన్నారు.పదేండ్లుగా ప్రభుత్వ పథకాల కోసం 'ఒంటె పెదాలకు నక్క'ఆశపడ్డ చందంగా రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం ఇన్నేండ్లుగా ఎదురు చూసి మోసపోయారన్నారు.ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం ఉద్యోగులకు మాత్రం ఐఆర్ ఇవ్వడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెంలింగయ్య, కడారి లింగయ్య, రాయల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

- **కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రతి ఒక్కఓటరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ బ్యాలెట్ ,వీవీప్యాట్స్, లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు ఆవశ్యకతపై జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో ఓటర్లను చైతన్యం పరిచేందుకు సెల్ఫీ పాయింట్స్‌లను ఏర్పాటు చేయనైనదన్నారు. ఓటర్లు ఈవీఎం, వీవీప్యాట్స్ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కలెక్టరేట్‌లోని అన్ని నియోజక వర్గాలకు పంపించేందుకు సిద్ధంగా ఉంచిన సెల్ఫీ పాయింట్స్ లను పరిశీలించారు.అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ అశోక్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామపంచాయతీ కార్యాలయానికి శుక్రవారం వార్డు ప్రజలు తాళం వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు వార్డు ప్రజలు మాట్లాడుతూ మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ 10వ వార్డు పరిధిలో వారం రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడిందని, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలుమార్లు వార్డు సభ్యునికి, సర్పంచ్‌కు తెలియ జేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో ఏం చేయాలో తోచక గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశామన్నారు.ఇప్పటికైనా గ్రామ వార్డు సభ్యుడు,సర్పంచ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ వీలైనంత త్వరగా స్పందించి తమ తాగునీటిసమస్యను తీర్చాలని కోరారు.



తాగునీటిసమస్య ఉంది వాస్తవమే
సర్పంచ్ కోడారు వెంకటేశ్వర్లు

కొంతకాలంగా పదవ వార్డులో తాగునీటి సమస్య ఉందని తెలియజేసినప్పటికీ మోటారు కాలిపోవడంతో కోదాడలోని ఎలక్ట్రికల్ షాపుకు తరలించి రిపేరు చేయించడంలో జాప్యం జరిగింది. వీలైనంత త్వరలో సమస్యను అధిగమిస్తాం.

బీసీ బిడ్డనైన తనను గెలిపించాలి

- **బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్**

నవతెలంగాణ-చివ్వెంల

70 ఏండ్లుగా బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కట్లేదని, ఉన్నత కులాల పాలనలో అడుగున పడ్డామని, మన వర్గాలకు న్యాయం జరగాలంటే బీసీ బిడ్డనైన తనను గెలిపించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ కోరారు.శుక్రవారం చివ్వెంల మండలకేంద్రంలోని నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడారు.బాద్యాతండాలో 150 మందికి పైగా, బండమీది చందుపట్ల గ్రామంలో 8వ వార్డు సభ్యునితో సహా 50 మంది బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల నుండి పెద్దఎత్తున పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పేరుతో పెద్దఎత్తున అవినీతి చేసి ఆ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు.మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమాలకు, బెదిరింపులకు ఇక కాలం చెల్లిపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు దళితబంధు, బీసీబంధు పేరుతో బహుజనులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బద్దం అశోక్ రెడ్డి, బోడపట్ల శ్రీను, కౌన్సిలర్ లింగానాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం సైదులు, సురేష్ యాదవ్, చింతకాయల జానయ్య, సుంకరబోయిన రాజు, పరాల సాయి యాదవ్, లింగరాజు యాదవ్, అవుదొడ్డి శ్రీకాంత్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదరణ పొందిన నాయకురాలు ఎల్లావుల జయమ్మ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ప్రజాదరణ పొందిన నాయకురాలు ఎల్లావుల లింగయ్య సతీమణి ఎల్లావుల జయమ్మ అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్ అన్నారు అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందిన ఎల్లావుల జయమ్మ మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. జీవితాంతం పేద ప్రజల అభివృద్ధి కోసం పోరాడిన మహా నాయకురాలు అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవులరాములు, నాయకులు పాలకూరి బాబు,ఉస్తే నారాయణరెడ్డి,ధూళిపాల ధనుంజయ నాయుడు,గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, మామిడి వెంకయ్య, గొట్టే రామయ్య, జక్కుల వీరయ్య, సీపీఐ(ఎం) నాయకులు నాగవరపుపాండు,పల్లె వెంకట్‌రెడ్డి, అట్లూరి హరిబాబు, బెల్లంకొండ అమర్ ,ఎండి అజీజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం'

నవతెలంగాణ-తుంగతుర్తి

కార్మికుల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్కేవీ మండల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలన్నారు.ఈనెల 29న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను కార్మికులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గడ్డం సోమేష్, కూరపాటి సోమేష్ ,భవన నిర్మాణ మండలాధ్యక్షులు బొంకురి శ్రీను, ప్రధాన కార్యదర్శి కె. వెంకన్న కుంభం మహేష్, చిత్తలూరి రాజేష్, గుడిపాటి సైదులు, వెంకన్న, పోలేపాక రాజేష్ గణేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ఒక్క సీటివ్వకపోవడం అన్యాయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ముదిరాజ్‌లకు బీఆర్ఎస్ ఒక్క సీటివ్వకపోవడం అన్యాయమని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరు శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ అంజయ్య, రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్ కోరారు. శుక్రవారం పట్టణంలో జరిగిన నియోజకవర్గ ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్య వైఖరితో ముదిరాజ్‌లు విద్యాపరంగా, రాజకీయపరంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు.బీఆర్ఎస్ ముదిరాజ్‌లకు ఒక్క సీటివ్వకపోవడం అన్యాయమన్నారు.రాష్ట్రంలో 62 లక్షల జనాభా వున్న ముదిరాజు కులస్తులను రాష్ట్రంలోని అన్ని పార్టీలు విస్మరించడం విచారకరం అన్నారు.ముదిరాజ్ కులస్తులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని, లేనిపక్షంలో రానున్న ఎన్నికలలో ముదిరాజ్ కులస్తుల శక్తిని చూపాలని కోరారు.కోదాడ నియోజకవర్గంలో ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో వున్నా నేటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా ఇప్పటివరకు టికెట్ ఇవ్వకపోవడం రాజకీయ పార్టీల దురహంకారానికి నిదర్శన మన్నారు.కోదాడ నియో జకవర్గంలో ముది రాజ్ కులస్తులంతా కలిసి తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. అంతకు ముందు ముదిరాజ్ కులస్తులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషబోయిన భాస్కర్, టీ.రామయ్య, మద్దెల సంతోష్, వనిత, నియోజకవర్గ అధ్యక్షుడు మూసి శ్రీను, నియోజకవర్గ నాయకులు సారగండ్ల సత్తయ్య, నాయిని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

ఎన్నికల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి అర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-దేవరకొండ

నల్లగొండ,దేవరకొండ నియోజక వర్గం లో ఎన్నికల నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగిఉండాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అర్.వి.కర్ణన్ అన్నారు.పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై శుక్రవారం దేవరకొండ లో ఎంకె.అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణా కేంద్రంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ రోజున ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన ఉండటం చాలా కీలకమన్నారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈవీఎం,వివి ప్యాట్ ల ఉపయోగం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీ రాములు, తహసిల్దార్లు, నియోజకవర్గ శిక్షణా నోడల్ అధికారి కత్తుల అరుంధతి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు , ప్రిసైడింగ్ అధికారులు, సహయ ప్రిసైడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌సీ సెంటర్‌ను పరిశీలించిన



కలెక్టర్, ఎస్పీ

దేవరకొండ పట్టణం దొంతి నేని నర్సమ్మ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ సెంటర్‌ను శు క్రవారం జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్, ఎస్పీ అపూర్వ రావుతో కలిసి పరిశీలించారు. డీఆర్‌సీలో ఈవీఎంలు భద్ర పరచిన స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆర్‌డీఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం పరిశీలించారు. నామినేషన్ లు వేసేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఆయన వెంట ఆర్డీఓ శ్రీ రాములు,తహశీల్దార్ సంతోష్ కిరణ్ ఉన్నారు.

బలిదానాలతోనే రాష్ట్రం సిద్ధించింది

- గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి
- 40 వేల మెజారిటీతో మళ్లీ గెలవబోతున్నం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ బిడ్డలు ప్రాణాలను బలి తీసుకుంటే గానీ కాంగ్రెస్ తెలంగాణ ప్రకటన చేయలేదని ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి



అన్నారు. శుక్రవారం, యాదగిరిగట్ట మండలం సైదాపురం గ్రామంలో ప్రచారం ప్రారంభించి మాట్లాడుతూ సైదాపురం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం నాకు సెంటిమెంట్, సైదాపురం ఆడబిడ్డగా భావించి మరోసారి ఆశీర్వదించండి, గెలిపించే బాధ్యత సైదాపురం ప్రజలదే అన్నారు. ఎవరికి ఏం అవసరం, ఏ కులానికి ఏం కావాలో కేసీఆర్ కు తెలుసు కాబట్టే అందుకనుగుణంగా పథకాలు అమలు చేస్తున్నారు అని అన్నారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సైదాపురంలో జీపీ బిల్డింగ్ సహా అన్ని కుల సంఘాలకు భవనాలు కట్టించాం, కులాల పేరుతో కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోంది అని విమర్శించారు. కేసీఆర్ పాలనతో తెలంగాణ ప్రజలకు గౌరవం పెరిగింది అన్నారు. ఎంపీగా గెలిచిన కోమటిరెడ్డి సైదాపురానికి ఒక్క రూపాయి అయినా ఇచ్చిండా, కాంగ్రెస్ కు ఓటేస్తే మురికి కాల్వలో వేసినట్లే, మహిళల కోసం కేసీఆర్ తిప్పలు వర్ణనాతీతం, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ నాయకులవి జూటా మాటలు, అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్ మళ్లీ ఒక్క ఛాన్సంటూ ముందుకొస్తున్నరు, అరవై ఏండ్ల చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తరు అన్నారు. అరవై ఏండ్లలో కాంగ్రెస్ పీకిందేం లేదు. నమ్మకానికి కేసీఆర్ పెట్టింది పేరు కేసీఆర్ హామీ ఇచ్చాడంటే నెరవేర్చి తీరుతడు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, బిఆర్ఎస్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అహ్మద్, యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మండల నాయకులు తోటకూరి మల్లేష్, మిట్ట వెంకటయ్య, గడ్డమీది రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి కి కృషి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు


నవతెలంగాణ-మిర్యాలగూడ



తండాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని అవంతి పురం, బాధలపురం, యాద్గారిపల్లి, కాలుపల్లి తండా, కాల్వపల్లి, ఉట్లపల్లి, తక్కెలపాడు, తడకమళ్ళ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అనంతరం పలువురు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ చిట్టిబాబు నాయక్ సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్లకు...
అసమ్మతి సెగ

- ఒంటెద్దు పోకడే కారణం
- ఓడించడమే లక్ష్యమంటున్న అసమ్మతి వాదులు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు బీఆర్ఎస్ లో తీవ్రస్థాయిలో అసమ్మతి గళాలు వినిపిస్తున్నాయి.ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అభివృద్ధి,పార్టీ కార్యక్రమాలు చేపడుతూ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమను అగౌరపరుస్తున్నారని పలువురు అసమ్మతి వాదులు,ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఏకపక్ష ధోరణి తమకు నచ్చడం లేదని ఆరోపణలు చేస్తున్నారు.సాధారణ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఓడించడమే తమ లక్ష్యం అన్నట్టుగా అసమతినేతలు పావులు కలుపుతున్నారు.గురువారం మునుగోడులో ప్రజా ఆశీర్వాద సభ పేరుతో నిర్వహించిన సీఎం సభకు అసమ్మతి నేతలు ఎవరు హాజరు కాకపోవడం గమనార్హం. ఇటీవల అసమ్మతి వాదులందరూ హైదరాబాదులోని హోటల్లో రహస్య సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తమకు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సాధారణ ఎన్నికల్లో ఓడించేందుకు ఎవరి ప్రయత్నాలు వారు చేద్దామని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.మునుగోడు జడ్పిటిసి భర్త నార బోయిన రవి వంటి కొంతమంది నేతలు బహిరంగంగానే సోషల్ మీడియాలో వీడియోలు పెట్టి కోసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారు. మొదటి నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి టికెట్ ఇవ్వొద్దని అసమ్మతి నేతలు తమ గళాలను వినిపిస్తునే ఉన్నారు.అయినా అధిష్టానం పట్టించుకోవడం లేదని గుర్రుగా ఉన్నారు.ఉప ఎన్నికల్లో గెలిపించి తప్పు చేశామంటూ ముఖ్య నేతలకు సైతం పిర్యాదు చేసినట్లు తెలుస్తుంది.ప్రభాకర్ రెడ్డి ఉప ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచి తమపై మరింత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.దళిత బంధు,బీసీ బంధు,గృహలక్ష్మి పథకాలలో తమకు ఎక్కడ ప్రాధాన్యత కల్పించలేదని మండి పడుతున్నారు.సీఎం సభకు హాజరు అవ్వకుండా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కళాలు వినిపిస్తున్న వారిలో మునుగోడు జడ్పీటీసీ సభ్యులు భర్త నారబోయిన రవి, నాంపల్లి జెడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, కర్నాటి విద్యాసాగర్,మర్రిగూడ మాజీ ఎంపీపీ రాజు గౌడ్,నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్,చెరుకు కృష్ణయ్య ఎంపిటిసి సభ్యులు, మహమ్మద్ రఫీక్ కోఆప్షన్ సభ్యులు, వనం నిర్మల యాదయ్య ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్ చలమల్ల వెంకట్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్,ఎంపిటిసి రాజు నాయక్ ,నారాయణపురం సర్పంచ్ సికిలంమెట్ల శ్రీహరి,ఆందోల్ మైసమ్మ చైర్మన్ సిద్దిపేట శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య గౌడ్,తడక చంద్ర కిరణ్, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు ముటుకులోజు రాఘవ,సోషల్ మీడియా ఇంచార్జ్ దోర్నాల గజేందర్ లతో పాటు పలువురు సీనియర్ నాయకులు 20 మందికి పైగా ఎంపీటీసీలు,40 మందికి పైగా సర్పంచుల హెూదాలో ఉన్నటువంటి నాయకులు ఉన్నారు.

కుంభం అనిల్‌కు అపూర్వ స్వాగతం

- విజయతిలకం దిద్ది, పూలవర్షంతో స్వాగతం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలో అనంతారం, తాజ్ పూర్, హనుమాపురం, మన్నేవారి పంపు గ్రామలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించగా, ఆయా గ్రామాల మహిళలు విజయ తిలకం దిద్ది, పూల వర్షంతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి మాట్లాడారు. ఈసారి భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ పార్టీ జెండా కార్యకర్తలు, నాయకులు నియోజవర్గ ప్రజల సహకారంతో ఎగరవేనున్నట్లు, 40 సంవత్సరాల చరిత్రను తిరగరాసి, సోనియామ్మకు గిఫ్ట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతారం గ్రామంలో కట్ట మోజు అనూష, రేణుక, మదిరే చంద్రమ్మ, జీఎంపిఎస్ నాయకులు మదిరి అంజయ్య, తుమ్మల దశరథ, రాజిరెడ్డి, కల్లెం లింగారెడ్డి, బొడ్డు మల్లేశం, చిన్నం రాజిరెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు అచ్చయ్య గౌడ్, కోట పెద్ద స్వామి, వల్లందాస్ ఆదినారాయణ, ఎల్లంల జంగయ్య యాదవ్, చిక్కుల వెంకటేశం, చుక్క స్వామి, ఫకీర్ కొండల్ రెడ్డి, ఉప సర్పంచ్ విట్టల్







వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మేటి వెంకటేష్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్, ఏనుగు ధర్మారెడ్డి, రంగ మల్లేష్, ఎల్లారెడ్డి, మోటే బిక్షపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పిట్టల రజిత, కోట మహేందర్, మన్నె వారి పంపు నాయకులు గుండ్ల రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండ్ల నర్సిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి గంగాదేవి రావి, చిన్నం శ్రీనివాస్, జిల్లా ఎస్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి నాయక్, ఎడుమేకల మహేష్, పాండు నాయక్, లుర్తయ్యా, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి షానూర్, కొండల్ పాల్గొన్నారు.

తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ సాధించింది నిల్

- ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశమివ్వండి
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు లో మార్పుతోనే అభివృద్ధి సాధ్యం, తొమ్మిదిన్నర ఎండ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదు అని అన్నారు. యాదగిరిగుట్ట మండలంలో, శుక్రవారం పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వాళ్ళు మాత్రమే అభివృద్ధి అయ్యారు కానీ ఈ ప్రాంతం అభివృద్ధి కాలేదన్నారు. తెలంగాణ సంపద ప్రతి ఒక్క కుటుంబానికి అందాలని సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే కేవలం బి ఆర్ ఎస్ కుటుంబాలకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకే తెలంగాణ సంపద పోతుందనీ అన్నారు. సోనియా గాంధీ తెలంగాణలోని ప్రతి కుటుంబానికి, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు సంపద అందే విధంగా ఆరు గ్యారెంటీ స్కీములు ప్రకటించారని అన్నారు.ఈ ఆరు గ్యారెంటీ స్కీం లలో మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. తెలంగాణ ద్రోహులు తెలంగాణ సంపాదను దోచుకుంటు దాచు కుంటున్నా రన్నారు. ఎలక్షన్లు వచ్చినప్పుడు ఆ నోట్ల తోటే ఓట్లు కొనాలని



చూస్తున్నారని విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులకు పెద్దపీట వేసి ఏకకాలంలో రుణమాఫీ చేశాయని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ఏకకాలంలో 2 లక్షలు రుణమాఫీ చేస్తుందని అన్నారు. రైతులను రాజు చేసే విధంగా మద్దతు ధర కంటే 500 ఎక్కువ పెట్టి అన్ని రకాల పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బా ఇండ్లు ఎందుకు ఇచ్చారు మేము గెలిస్తే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామన్న బిఆర్ఎస్ పార్టీ ఎంతమందికి ఇచ్చిందో చెప్పాలని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి ఒక్క అర్హులకు పక్కా ఇల్లు కట్టించి తీరుతామని అన్నారు. ఇప్పుడు పెరిగిన అవసరాలకు, ధరలకు అనుగుణంగా పెన్షన్ 4వేలకు ఇస్తామన్నారు. రెండుసార్లు అవకాశం ఇస్తే వేల కోట్లు సంపాదించుకొని పనిచేయ చేతకాక బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిర్లా ఐలయ్య సమక్షంలో యువకులు, పెద్దలు మహిళలు భారీ ఎత్తున పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రామజీపేట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుండె సిద్దులు, ఉపాధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ శంకర్, యూత్ అధ్యక్షులు కృష్ణ యువకులను, కురుమ సంఘం నాయకులను పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కలేపెల్లి బిక్షపతి (చెల్వోజి), కురుమా సంఘం నాయకుడు బండ చంద్రయ్య, యువకులు ఒగ్గు సురేష్, కుండే శివకుమార్, కుండె శేకర్, కలేపెల్లి అనిల్, కలేపెల్లి శ్రీకాంత్, ఎగ్గిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట మండలం చోల్లెరు గ్రామంలో బీర్ల ఐలయ్య ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి వందమంది బిర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్, మాజీ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంతిసారం శంకర్, మాజీ ఉపసర్పంచ్ దొంతిసారం శ్రీనివాసులు, మాజీ పాల సంఘం చైర్మన్ గడ్డమీదీ శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు తోటకూరి శివరాజ్, శ్రీనివాస్ చారి, కోక్కలకొండ సిద్ధి రాములు, మాజీ వార్డ్ మెంబర్ కోక్కలకొండ మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ తోటకూరి భవాని, లింగాల శ్రావణి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ జడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆర్ కే పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, వంగపల్లి సర్పంచ్ కానుగు కవిత బాలరాజ్ గౌడ్, ఎంపిటిసి కోక్కలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే కాంగ్రెస్ పై బీఆర్ఎస్ అసత్య ప్రచారం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎన్నికల్లో లబ్ది పొందాలని ఓట్ల కోసమే కాంగ్రెస్పై బిఆర్ఎస్ పార్టీ అసత్యపు ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక రాజీవ్ భవన్ లో పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు అధికార బీఆర్ఎస్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుబంధు నిధులు నవంబర్ 2వ తేదీ లోపు చెల్లించాలని రేవంత్ రెడ్డి చెప్పారని దానిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి రైతుబంధును నిలిపివేయాలని అసత్యపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చిరుమర్రి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మైనార్టీస్ జిల్లా అధ్యక్షులు సలీం,ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఆరిఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలికాంత రెడ్డి, కాకునూరి బసవయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బకారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిపథంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం

- 'నవతెలంగాణ'తో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

50ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగన్నరేండ్లలో చేసి చూపించా.తాను తన కుటుంబసభ్యులకు కూడా సరైన సమయం వెచ్చించలేకపోయా.రోజుకు 18 గంటలు నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమ చేశానని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన 'నవతెలంగాణ'తో ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు.

నియోజకవర్గంలో అన్ని గ్రామాల ముఖచిత్రం మార్చా?

తాను ఎన్నికలలో గెలుపొందిన నాటినుండి ఎటువంటి బేసిజాలకు పోకుండా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించా.నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 141 గ్రామపంచాయతీలలో రెండు మున్సిపాలిటీలలో రూ.వందల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా.50ఏండ్లుగా జరగని అభివృద్ధి కార్యక్రమాలను నాలుగున్నరేండ్లలో చేసి చూపించా.తానెక్కడో హైదరాబాద్‌లో ఉండకుండా నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై వారి అవసరాలు తెలుసుకుని గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రత్యక్షంగా చూసి వాటిని పరిష్కరించా.నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాలలో రోడ్లు,మంచినీరు, విద్యుత్ సమస్యలపై మౌలిక సమస్యల పరిష్కారం కోసంప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేశా.అన్ని గ్రామాల ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయి.సామాన్యుడు కూడా తన వద్దకు ధైర్యంగా వచ్చి వారి సమస్యలను చెప్పుకుంటారు.తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనని గెలిపిస్తాయి



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎంత మెజార్టీతో గెలుస్తానని అనుకుంటున్నారు?

నియోజకవర్గంలోని 141 గ్రామపంచాయతీలలో 85శాతం బీఆర్ఎస్‌కు బలం ఉంది.గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం జిల్లా స్థాయికి పార్టీని అభివృద్ధి చేశా.50,000 మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను నమ్ముకుని తాను రాజకీయాలకు వచ్చానని వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించా.ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా, మోసాలు చేసినా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రెండవసారి ఎగిరేది గులాబీజెండా మాత్రమేనని, అందులో ఎటువంటి అనుమానం పెట్టుకోవద్దు. నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్‌నాయకులతో, కార్యకర్తలతో తనకు సత్సంబంధాలు ఉన్నాయి.

మీ గెలుపునకు ప్రధాన అంశాలు ఏమిటి?

నియోజకవర్గ పరిధిలో పట్టణ గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా తాను అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశా.తాను చేసిన అభివృద్ధే గెలుపునకు ముఖ్య కారణమవుతుంది.అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తా. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని,ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు.

నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేశారు?

నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుంచి సుమారు 3800 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి పథంలో హుజూర్‌నగర్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చా.సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో శరవేగంగా అభివృద్ధి పనులు పూర్తి చేశా. నియోజకవర్గంలో వివిధ మండలాల్లో 34 నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించా.నియోజకవర్గపరిధిలోని మేళ్లచెర్వు స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయం, జాన్‌పహాడ్ దర్గాలకు ప్రత్యేక నిధుల నుండి ఒక్కో దానికి రూ.50 లక్షలు మంజూరు చేయించా.అదేవిధంగా నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న ఏడు ప్రసిద్ధ దేవాలయాలకు, హుజూర్‌నగర్ మండలంలోని ఏడు దేవాలయాలకు రూ.3.56 కోట సీజీఎఫ్ నిధులు మంజూరు చేయించా.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీప, దూప నైవేద్యం పథకం ద్వారా నియోజకవర్గంలోని 20 దేవాలయాలను ఎంపిక చేసి నిత్యం పూజా కార్యక్రమాలు జరిగేలా చూస్తున్నా.నియోజకవర్గంలోని అన్ని రంగాలకు సమ ప్రాధాన్యాన్ని ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టా.

సాగునీటి రంగాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు?

నియోజకవర్గంలో అత్యధికంగా రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.వారి ప్రధాన సమస్య అయిన సాగునీరు ఆయకట్టు చివరి భూములకు అందాలనే ఉద్దేశంతో జాన్‌పాడు బ్రాంచ్ సీసీ లైనింగ్ పనులు ముక్త్యాల బ్రాంచ్ సీసీలైనింగ్ పనులను 340 కోట్ల రూపాయలతో చేపట్టి పూర్తి చేశా.అదేవిధంగా రూ.27 కోట్ల వ్యయంతో ఏడు చెక్ డ్యాములను పూర్తి చేశా.రూ.3.96 కోట్లతో సాగర్ ఎడమకాల్వపై బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశా.రూ.58.82 కోట్ల నిధులతో నియోజకవర్గంలో మిషన్ కాకతీయ పథకం కింద 126 చెరువులు అభివృద్ధి చేసి భూగర్భ జలాలను పెంచా.రూ.75 కోట్లతో గుర్రంపోడు నక్కగూడెం లిఫ్టుల మరమ్మతులు పూర్తి చేశాం. మొత్తం 1630 కోట్ల రూపాయలతో కొత్త లిఫ్టులు ఏర్పాటు చేసి లైనింగ్ పనులు పూర్తి చేశాం.హుజూర్‌నగర్ పట్టణంలో కూడా రూ. 8.40 కోట్లతో, మినీట్యాంక్ బండ్ రూ.6.30 కోట్లతో ఔటర్‌రింగ్ రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేశా.

నియోజకవర్గంలో అధిక గిరిజనుల అభివృద్ధి ఎలా సాగింది

గిరిజన తండాలు త్వరితగతిన అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రతి 500 జనాభా గలిగిన గిరిజనతండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశాం.నియోజకవర్గపరిధిలోని అన్ని మండలాల్లో 40 తండాలను గ్రామపంచాయతీగా చేశాం.అదేవిధంగా గిరిజన సంక్షేమం కోసం రూ.3.50 కోట్ల వ్యయంతో బంజారా భవన్,మేళ్లచెర్వు మండలకేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అదేవిధంగా మఠంపల్లి మండల కేంద్రంలో గిరిజన భవన నిర్మాణం మఠంపల్లి మండలంలో 12 కోట్లతో బీటీ రోడ్లు రోడ్ల మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు అన్ని గిరిజన గ్రామాలకు లింకు రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వీటి కొరకు 35 కోట్లు మంజూరు చేశామన్నారు గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు

విద్య, వైద్య రంగంలో వచ్చిన మార్పులు ఏమిటి?

తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మన ఊరు-మన బడి పథకం ద్వారా నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 87 పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.16. 81 కోట్లు కేటాయించేందుకు కృషి చేశా.అంతేగాకుండా నియోజకవర్గవ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలను కూల్చివేసి నూతన పాఠశాల భవనాల ఏర్పాటు అదనపు తరగతి గదుల ఏర్పాటు అదనపు మౌలిక వసతులు ఏర్పాటుకు తన నిధులు వెచ్చించా. చింతలపాలెం మండలంలో కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల భవన నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేయించా.నియోజకవర్గంలో మొత్తం ఆరు గురుకుల పాఠశాలలో రెండు మోడల్ పాఠశాలలు, బాలికలకు ప్రత్యేక విద్యను అందించాలనే లక్ష్యంతో పాలకీడు,చింతలపాలెం మండలాల్లో రూ.7 కోట్లతో రెండు కస్తూర్బాపాఠశాలలను మంజూరు చేయించా.గిరిజన బీసీ మైనారిటీ మోడల్ పాఠశాలలతో కలిపి మొత్తం 12 నూతన పాఠశాలలను ఏర్పాటు చేశాం.నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ కనబరిచా.జిల్లా పరిషత్ నిధుల ద్వారా నియోజకవర్గంలోని 20 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆప్యాధునిక శాస్త్ర సాంకేతికత కలిగిన సైన్స్ ల్యాబులను ఏర్పాటు చేశాం.వైద్య రంగంలో కూడా మార్పులు తీసుకొచ్చా.హుజూర్‌నగర్ నియోజకవర్గం కేంద్రంలోని ఏరియాస్పత్రిలో వంద పడకల సామర్థ్యాన్ని పెంచి అత్యాధునిక వైద్య పరికరాలు ఏర్పాటు మెరుగైన వైద్య సదుపాయాలు సమకూర్చాం.ప్రభుత్వాస్పత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించడానికి రెండు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచా. కిడ్నీ రోగులకు కావాల్సిన డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశా.రక్తనిధి కేంద్రాన్ని ఏర్పాటు చచయించా.నియోజకవర్గంలో మెరుగైన వైద్య సేవలందించాలనే ఉద్దేశంతో 11 ఉప ఆరోగ్యకేంద్రాలు, బస్తీ పల్లె దవాఖనలు ఏర్పాటు చేశాం.అవిధంగా ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయించా.హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఆదనప జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రత్యేక చొరవచూపి ఏర్పాటు చేశామన్నారు

విద్యుత్ రంగానికి మీరుందించిన సహకారం ఎటువంటిది?

నియోజకవర్గంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో సుమారు 67 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ మండలాల్లో గ్రామాల్లో అవసరం ఉన్నచోట విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయించా.నూతన ట్రాన్స్‌ఫార్మర్లను, విద్యుత్ లైన్లను, విద్యుత్‌స్తంభాలను నూతనంగా ఏర్పాటు చేసి గ్రామీణ, పట్టణకేంద్రాలలో కూడా విద్యుత్ సరఫరాకు ఆటంకాలు జరగకుండా చర్యలు తీసుకున్నాం.

మీ తండ్రి పేరున అందిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించండి

మా తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన అంకిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గపరిధిలోని సుమారు 1500 మంది నిరుపేద నిరుద్యోగవిద్యార్థిని విద్యార్థులకు ఉచిత భోజన వసతి తో పాటు ఉచిత శిక్షణ ఇప్పించా.అదేవిధంగా ఆర్థికసాయం అందించా.ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టి ముందుకెళ్తున్నాం.

నియోజకవర్గంలో రౌడీయిజం, అవినీతి పెరిగిందని ఎంపీ ఉత్తమ విమర్శిస్తున్నారు దానికి మీ సమాధానం?



తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రౌడీయిజం, గుండాయిజం పెరిగిందని పెరిగిందని ఉత్తమ కుమార్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు అర్థరహితం. కావాలనే ఆయన ఆరోపణలు చేస్తున్నారు.ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఏ గ్రామాలలో దాడులు జరిగాయి.. ఎవరి మీద కేసులు పెట్టామనే విషయాలను ఆధారాలతో ఉత్తంకుమార్‌రెడ్డి ప్రజల ముందుంచాలి.ఇవన్నీ ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం. నియోజకవర్గంలో కేవలం తాను అభివృద్ధిపై దృష్టి సారించా. వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం.ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప మిగతా సమయంలో తాను రాజకీయాల గురించి ఆలోచించను.ఆయన అభివృద్ధిపై ఎవరు ఎక్కడ చర్చ పెట్టినప్పటికీ తన పాల్గొనడానికి సిద్ధమన్నారు

ఇటీవల కొంతమంది నాయకులు పార్టీని వీడుతున్నారు. దాని ప్రభావం ఏ విధంగా ఉంటుంది?

తాను నాయకులందరికీ వారి స్థాయిలో వారికి ఇవ్వాల్సినగౌరవం ఇచ్చానని వారు పార్టీని వదలిపోవడంపై తానువారిపై ఎటువంటి విమర్శ చేయను.వారే ఆత్మ విమర్శ చేసుకోవాలి.తనకు ప్రజాబలం ఉందని ప్రజల్ని నమ్ముకొని రాజకీయాల్లోకి వచ్చా.ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వాడిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని రాజకీయాల్లోకి వచ్చా. 95శాతం పైగా అభివృద్ధి చేసి చూపెట్టా.ఈనెల 31వ తేదీనహుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో జరిగే సీఎం బహిరంగ సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మేధావులు, విద్యావంతులు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శనివారం | అక్టోబర్ 28, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన మోత్కుపల్లి, రాజగోపాల్ రెడ్డి, విద్యాసాగర్



నవతెలంగాణ-ఆలేరు టౌన్

మాజీ మంత్రి, ఆలేరు మాజీ శాసనసభ్యులు మోత్కుపల్లి నరసింహులు, మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శాసనసభ మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్ ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావులు శుక్రవారం రాష్ట్ర స్టార్ క్యాంపియన్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరి కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా కార్గే కోరారు. పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పి సధరంగా ఆహ్వానించారు.

ఇంజనీరింగ్ కాలేజీని పరిశీలించిన జాయింట్ కమిషనర్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కాలేజీని రాచకొండ పోలీస్ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కోసం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు భద్రతా సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, అడిషనల్ డిసిపి రవికుమార్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, భువనగిరి ఎసిపి వెంకటరెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గడపగడపకూ సంక్షేమ పథకాలు అందాయి

- గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-గుండాల

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గడప గడపకు అవసరానికి ఒక సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ దని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలషాపురం, వంగాల, అంబాల, పాచిల్ల, గుండాల గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు.అబద్ధాలు చెప్పే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని,సీఎం కేసీఆర్ అనునిత్యం పేదల కోసం కష్టపడే వ్యక్తని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మీ రాములు, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గడ్డమీది పాండరి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, సర్పంచులు గోపాల్దాస్ భిక్షమమ్మ, పిట్టల హేమలత, జక్కుల భిక్షమయ్య, పాల అబ్బులు,యాస భాసిరెడ్డి, పందుల రేఖ ఎంపీటీసీలు పొన్నగాని మహేష్, కుంచాల సుశీల పాల్గొన్నారు.



4 ఏండ్లుగా పెన్షన్ ఇవ్వడం లేదంటూ ప్రశ్నించిన మహిళ..

మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా తన భర్త బుషిగంపల సోమయ్య చనిపోతే నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ ఇవ్వడం లేదంటూ యాదమ్మ ఆమె కుమారుడు అంజయ్య ప్రశ్నించగా.. ఎమ్మెల్యే ప్రచార రథం దిగి వెళ్లిపోయారు.

6 గ్యారంటీలపై మహిళలు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలంటూ.. శుక్రవారం మహిళలు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు నిర్వహించారు. మొదటగా స్థానిక శ్రీ రామకృష్ణ మందిరంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ అధ్యక్షురాలు పోలోజు విజయలక్ష్మి, వార్డు మెంబర్ ఆకిరెడ్డి ఉమా, మాజీ వార్డ్ మెంబర్ గోలేన ఎల్లమ్మ, నమిలే భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం, నాయకులు బెడి దే నర్సింలు, ఐరేని నవీన్ కుమార్ మేడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేటకు చెందిన మహమ్మద్ బాబర్ అలీ, వరిమడ్ల శీనులు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం రాజాపేటలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొంగిడి సునీత ఎమ్మెల్యేగా హట్రిక్ విజయం సాధించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్, సట్టు తిరుమలేశ, ఎడ్ల బాలలక్ష్మి, బెడిద వీరేశం, బోగ హరినాథ్, గుర్రం నర్సింలు, ఎర్ర గోకుల జస్వంత్, మొగిలి ఇస్తారి, చింతల దాసు, ఎర్రగోకుల చంద్రయ్య, కాకల్ల ఉపేందర్ ,ఎర్ర గోకుల రాజు గొల్లెన రాజు, పోసుకొండ రాములు, విష్ణు ఎర్రగోకల మల్లయ్య తదితరులు ఉన్నారు.

భువనగిరిరూరల్: భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపూర్ భువనగిరి సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దొంకేన ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల నాయకులు అన్నెపు శ్రవణ్, పలువురు బీజేపికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, పరమేష్ కుమార్‌లు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో పిఏసిఎస్ భువనగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. మార్కెట్లో ఎలా ఇవ్వని ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధికారి కె వెంకట్ రెడ్డి, ఏ ఈ ఓ మౌనియ, బ్యాంకు సీఈవో ఎం రామలింగా చారి, సిబ్బంది మల్లేష్, రైతులు అర్జున్ రెడ్డి, పాల్గొన్నారు.

బొమ్మాయిపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ కార్యదర్శి అంజిత్ రావు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ రాజీవ్, ఏఈఓ అనిల్, బ్యాంకు సిఈఓ ఎమ్ రామలింగాచారి, సిబ్బంది మల్లేష్, బొమ్మాయిపల్లి రైతులు పాల్గొన్నారు.

వలిగొండ: మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం కొనుగోళ్లను వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నేరుగా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వాయిద్ ఏఈఓ శృతి సూపర్వైజర్ రమేష్ అమరేందర్ ముత్యాలు పాల్గొన్నారు.



మరొక్కసారి అవకాశం ఇవ్వండి: పైళ్ల

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అభివృద్ధి చేశాను మరొక్కసారి అవకాశం ఇవ్వండి గతంలో పోచంపల్లి ఎలా ఉంది నేడు పోచంపల్లి ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించి మరొక్కసారి అవకాశం ఇస్తే పోచంపల్లి ఎంతో అభివృద్ధి చేస్తానని భువనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ నాలుగో వార్డు ఆరో వార్డు 7 9 వార్డులలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. చేనేత మిత్ర చేనేత భీమా లాంటి నేతన్నలకు నెలకు రూ.3 వేల చొప్పున తమ ఖాతాలోనినేరుగా పడేటట్లు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చామన్నారు. గతంలో ఈ ప్రాంతాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి పార్టీ నాయకులు తడక రమేష్ వెంకటేశం కౌన్సిలర్లు కర్నాటి రవి గుండు మధు సామల మల్లారెడ్డి పెద్దల చక్రపాణి పాల్గొన్నారు.

నామినేషన్లు సజావుగా జరిగేలా చూడాలి

- ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్



అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, అడిషనల్ కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. ఆలేరు తహసిల్దార్ కార్యాలయంలో ఆలేరు అసెంబ్లీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన, నియమావళి, నామినేషన్లు ఏ విధంగా వేయాలని తెలియజేశారు. నామినేషన్లకు ఎలాంటి పత్రాలు జతపరచాలి, ఇప్పటివరకు అందిన ఓటర్ నమోదు దరఖాస్తులు, ఫారం-6 గురించి తెలిపారు. అభ్యర్థుల ప్రచార వాహనాల అనుమతులు, సభల అనుమతులు, సీవిజిల్ గురించి సవివరంగా మాట్లాడారు. ఎసిపి శివరాంరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రజలు శాంతి భద్రత పరిరక్షణ లో పోలీస్‌లకి సహకరించలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ శాఖ అధికారులు, నియోజకవర్గ, మండల తాసిల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్యను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ గెలుపు కొరతు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు తో కలిసి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను చైతన్య పరుస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలని కోరుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే, గ్యారెంటి పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతి విద్యాసాగర్

నవతెలంగాణ-నకిరేకల్

ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో శుక్రవారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, నకిరేకల్ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఇన్చార్జి మాణిక్ రావు ఠక్రే , టి పిసిసి అధ్యక్షుడు ఏ. రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఉన్నారు.

తుంగతుర్తిలో అధికార పార్టీ ఆగడాలని ఎదిరిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి



నవతెలంగాణ-మద్దిరాల

తుంగతుర్తి నియోజకవర్గంలో అధికారపార్టీ ఆగడాలను ఎదరిస్తామని, నవంబర్ 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను ఓడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు.మద్దిరాల మండలం గోరెంట్ల గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామంలో దళితబంధు,గృహలక్ష్మి పథకంలో ఇళ్ల ఎవరికి ఇచ్చారని ప్రశ్నించినందుకు ఆ గ్రామ సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవితపై బీఆర్ఎస్ అరాచక శక్తుల దాడిని ఖండించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గంలో దళితబంధు, బీసీబంధు,గృహలక్ష్మి, డబుల్‌బెడ్రూం ఇళ్ల లాంటి సంక్షేమ పథకాలు ఎవరికిచ్చారని ప్రశ్నిస్తే దాడులు చేయడం దుర్మార్గమన్నారు.మండలంలో సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప అర్హులకు ఇవ్వలేదని విమర్శించారు. గోరంట్ల గ్రామంలో సంక్షేమపథకాలు అర్హులకు ఇవ్వలేదంటూ అడిగినటువంటి గోరంట్ల మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవితపై మహిళా అని చూడకుండా మూకుమ్మడిగా దాడి చేశారని విమర్శించారు.ప్రశ్నిస్తే జీర్ణించుకోలేని ఎమ్మెల్యే పోలీసుల సమక్షంలోనే దాడికి ఉసిగొలిపాడని విమర్శించారు.ఇలాంటి దాడులను ప్రజలు ,ప్రజాతంత్రవాదులు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, గోరంట్ల మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధే ధ్యేయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శుక్రవారం మేళ్లచెర్వు మండల కేంద్రం నుండి పలువురు ముస్లిం యువతీ యువకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మసీదుల అభివృద్ధికి,ఈద్గా, కబరస్తాన్ అభివృద్ధికి తాను కృషి చేశానన్నారు.నియోజకవర్గ పరిధిలో నాలుగు నుండి పది కోట్ల రూపాయలు వెచ్చించానన్నారు.కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానదృష్టితో చూసిందన్నారు.అందుకే బీఆర్ఎస్‌లో చేరికలు అధికమవుతున్నాయన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు మోసపోవద్దన్నారు.నియోజకవర్గంలోఅభివృద్ధి చేసే వారికే ఓటేసి గెలిపించాలని కోరారు.తనను రెండోసారి గెలిపిస్తే నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నడిపిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో లాలు, ఆటోజాని, మదర్సా, బషీర్,బాబు, రఫీ, ఫిరోజ్‌ఖాన్, రియాజ్, యూసఫ్‌బీ, సాబేర, సుభాని, జరీనా, రియాణి పాల్గొన్నారు.

విచారణ సరే..! వెనకుందేవరో ?

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో గ్రేడ్2 ల్యాబ్ టెక్నీషియన్‌గా 19 నెలలు పనిచేసి డిప్యూటేషన్ మీద బదిలీపై వెళ్లిన ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ 19 నెలలలో కేవలం 8 నెలలు విధులకు హాజరై, మొత్తం 19 నెలలకు కొంతమంది సహకారంతో జీతం పొందినట్లు, 11 నెలలకు సుమారు రూ. 10 లక్షల ప్రజాధనాన్ని లూటీ చేశాడని సూర్యాపేట పట్టణానికి చెందిన శ్రీధర్ కొన్ని రోజుల కింద జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కోటాచలంకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు విచారణ కొరకు జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి వెంకటరమణ, జిల్లా ఫైలేరియా అధికారి సాహితి ఆధ్వర్యంలో కమిటీని నియమించారు.శుక్రవారం విచారణకు చేపట్టారు.విచారణకు సంబంధిత అధికారులైన హర్షవర్ధన్, స్రవంతి, మనిదీప్, రోహిణి, సత్యనారాయణలను పీహెచ్‌సీకి పిలిచి విచారణ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు.అయితే విచారణ ప్రారంభ, కొనసాగుతున్న తీరును జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పర్యవేక్షించారు.ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వ దోపిడీ చేయడం చిన్న స్థాయి వ్యక్తులతో సాధ్యం కాదని వీరి వెనుక ఎవరి హస్తం ఉందని ప్రజలలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే విచారణ ఇంకా పూర్తి కాలేదని, దీని వెనక ఉన్న వ్యక్తులేవరో, ఎంత ప్రభుత్వ సొమ్ము మాయం చేశారో పూర్తి స్థాయి విచారణ అనంతరం వివరాలను ఉన్నత అధికారులకు తెలియచేస్తామని తెలిపారు.

తగుచర్యలు తీసుకుంటాం: జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కోటాచలం

పూర్తి స్థాయి విచారణ అనంతరం వెనుక ఎవరున్నా కచ్చితంగా తగు చర్యలు తీసుకుంటాం.

కాంగ్రెస్ రెండో జాబితా విడుదల

- ముగ్గురికి టికెట్ కేటాయింపు
- సీపీఐ(ఎం)కు వదిలేసిన మిర్యాలగూడ
- మరో రెండు నియోజకవర్గాలు పెండింగ్

నవతెలంగాణ- మిర్యాలగూడ

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల గాను పోటీ చేసే అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర కసరత్తు చేసిన అనంతరం శనివారం సాయంత్రం విడుదల చేశారు. మొత్తం 45 స్థానాలకు టికెట్టు కేటాయించగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూడు సీట్లును ఖరారు చేశారు.ఎస్టి రిజర్వ్ అయిన దేవరకొండ నియోజవర్గానికి నేనావతు బాలు నాయక్, భువనగిరి నియోజవర్గానికి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు నియోజవర్గానికి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్లను ఖరారు చేసి ప్రకటించింది. మొత్తం 12 స్థానాలకు రెండు జాబితాలు కలిపి ఇప్పటికి 9 మంది అభ్యర్థులను ప్రకటించారు. వామపక్షాలతో పొత్తులో భాగంగా మిర్యాలగూడ స్థానాన్ని కేటాయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం ఒప్పుకుంది. ఇక మిగిలిన రెండు స్థానాలో తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో సూర్యాపేట, తుంగతుర్తి స్థానాలు మూడో విడతలో టికెట్ ఖరారు చేయనున్నారు. సూర్యాపేట నుండి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పిసిసి కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి తీవ్రంగా పోటీపడుతున్నారు. పటేల్ రమేష్ రెడ్డికి టికెట్ దాదాపు ఖరారు చేసినప్పటికీ దామోదర్ రెడ్డిని శుక్రవారం ఢిల్లీకి పిలిపించి కాంగ్రెస్ అధిష్టానం చర్చించింది. అతని అనుమతి కోసం కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తుంది. తుంగతుర్తి నియోజకవర్గం లో రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన అద్దంకి దయాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిడమర్తి రవి, మరొకరు తీవ్రంగా పోటీపడుతున్నారు. ఇందులో అద్దంకి దయాకర్ కే టికెట్ కేటాయించే అవకాశం కన్పిస్తుంది.

ఏఈవోలు ధాన్యం కొనుగోలుకు సహకరించాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు కోరారు. వానాకాలం 2023-24 సీజన్ వరి ధాన్యం పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం అదేవిధంగా, రెడ్డి కాలనీ సెంటర్లలోని కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్ఓ మాట్లాడుతూ ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మాయిచ్చారైజ్ వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని, మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని, ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పాలైన్లను కప్పుకొని మిల్లు వరకు చేరవేయాలని ఆదేశించారు.

ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- నాయకునిగా కాదు సేవకునిగా పనిచేస్తా
- ఆరు గ్యారెంటీలు ప్రజలకు అభయం లాంటివి
- రెండుసార్లు సునీతమ్మను గెలిపిస్తే అభివృద్ధి ఏది
- కేసీఆర్ మాటలు బూటకం
- ఆలేరుకు కాళేశ్వరం సాగునీరు హామీ ఏమైంది
- ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఒక్కసారి తనకు అవకాశం కల్పిస్తే నాయకునిగా కాకుండా సేవకునిగా పనిచేసి ఈ ప్రాంత రుణం తీర్చుకుంటానని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు.2023సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆయన నవ తెలంగాణకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. వివరాలు ఆయన మాటల్లోనే ...



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ఎలా ఫీల్ అవుతున్నారు.

చాలా సంతోషంగా ఉంది నేను చిన్ననాటి నుండి కాంగ్రెస్లోనే పనిచేశాను.ఎప్పుడు ప్రజల మధ్య ఉన్నాను. కష్టపడ్డ వారికి పక్కా న్యాయం జరుగుతుందనే దానికి నేనే ఉదాహరణ.

మీ గెలుపు అవకాశాలు ఎలా ఉన్నాయి?

నేను గతంలో మా స్వగ్రామం సైదాపురానికి సర్పంచ్ గా పనిచేశాను. అనంతరం గుట్ట మండల కేంద్రంలో ఎంపీటీసీగా పనిచేశాను ,2018 నుండి కాంగ్రెస్ ఆలేర్ ఇన్చార్జిగా గత నాలుగేళ్లగా పనిచేస్తున్నాను. నిత్యం ప్రజల మధ్య ఉండడం నాకు కలిసి వచ్చే అంశం.గత తొమ్మిదేండ్లలో నియోజకవర్గ అభివృద్ధి మొత్తం కుంటుపడింది.రాష్ట్రంలో కూడా కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగు చెందారు. కాంగ్రెస్ వస్తేనే అభివృద్ధి సాధ్యం అని నమ్ముతున్నారు. వీటితోపాటు పార్టి ప్రకటించిన ఆరు గ్యారెంటీ లతో ఇటు ఆలేరులో అటు రాష్ట్రంలో కాంగ్రెస్ ఖచ్చితంగా గెలుస్తుంది.

స్థానిక ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది ?

ఆలేరులో గత రెండు పర్యాయాలు గెలిచినఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి సొంత ఆస్తులు పెంచుకునేందుకు చూపిన శ్రద్ధ అభివృద్ధిపై పెడితే బాగుండేది.ఆమె భర్త మహేందర్ రెడ్డి ఆలేరుకు షాడో ఎమ్మెల్యేగా ఉంటూ వందల కోట్లు సంపాదించారు తప్ప ఆలేరు లోని 8 మండలాలకు వారు చేసిన అబివృద్ధి పనులు చెప్పుకోవడానికి కూడా పెద్దగా ఏమీ లేవు.

అభివృద్ధి బాగా జరిగిందని ఎమ్మెల్యే చెబుతున్నారుగా..

వందల కోట్లతో అభివృద్ధి అని చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే పట్టణంలోని ప్రశాంత్ నగర్, గుట్ట నుండి రాజపేట వెళ్లే రోడ్లను చూస్తేనే ఆమె చేసిన అభివృద్ధి ఏందో తెలుస్తుంది. గుంతల రోడ్లతో ప్రజల బాధలు వర్ణనాతీతం. గత నాలుగేళ్లగా యాదగిరిగుట్ట పట్టణాన్ని పట్టించుకోకపోగా ప్రస్తుతం కొన్ని నిధులు తెచ్చి అభివృద్ధి అంటూ శంకుస్థాపన చేసి విడిచిపెట్టింది. ఇవే పనులు ముందే చేస్తే పట్టణం అన్న బాగుపడేది.

మీరు గెలిస్తే ప్రజలకు ఏం చేస్తారు?

ఇప్పటికే తాము ఇచ్చిన 6 గ్యారంటీలను కచ్చితంగా ఆరు వారాల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ కేంద్ర నాయకత్వమే ప్రకటించింది. దాంతోపాటు ఆలేరు నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తా. ముఖ్యంగా ఒక గ్రామం నుండి మరో గ్రామంకు లింకు రోడ్లను అభివృద్ధి చేస్తా ,గ్రామాల నుండి మండల కేంద్రాలకు నియోజకవర్గ కేంద్రాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తాం.ఆలేరు నియోజకవర్గం సాగునీరు అందించే గంధ మల్ల ప్రాజెక్టు పనులను కూడా చేపట్టి పూర్తయ్యేందుకు కృషి చేస్తాం. నియోజకవర్గ యువతకు ఉపాది అవకాశాలు మెరుగుపరుస్తాం.

కేసీఆర్ ఆలేరుకు ఇచ్చిన హామీలు అమలు చేశారా?

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 లో ఎన్నికల ప్రచారానికి వచ్చి ఆలేరు ప్రాంతానికి మొత్తం కాళేశ్వరం నీళ్ల తెచ్చి సాగునీరు ఇప్పిస్తానని మాట ఇచ్చి ఇప్పటివరకు ఆ పనులు పూర్తి చేయ కుండా మాట తప్పాడు.గుట్టకు ఇప్పటికే 15 ,16 సార్లు వచ్చిన స్థానికులకు ఎటువంటి న్యాయం చేయలేదు.వాసాల మర్రిని దత్తత పేరుతో ఆగం చేశాడు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ హామీలకు హద్దే ఉండదు. చేసిన పనులు మాత్రం ఒక్కటి ఉండవు.

ప్రచారం ఎలా కొనసాగుతుంది?

నియోజకవర్గంలోని 8 మండలాల్లో తనను అభ్యర్థిగా ప్రకటించక ముందే పల్లె నిద్ర పేరుతో పాదయాత్ర చేస్తూ అన్ని గ్రామాల్లోనూ పర్యటించాను. అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత కూడా ఇప్పటికే మూడు మండలాల్లో పర్యటన కొనసాగుతుంది .మరో ఐదు మండలాలు పూర్తి చేసి నామినేషన్ అనంతరం మళ్లీ 8 మండలాల్లోని అన్ని గ్రామాల్లోనూ పర్యటించి కాంగ్రెస్ పార్టీ గెలిపించమని, గెలిపిస్తే ఏం చేస్తామో ప్రజలకు వివరించి వారి మనసులను గెలుస్తాం.

స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారం ఎలా ఉంది?

కాంగ్రెస్ పార్టీ టికెట్ గురించి ఎక్కువ మంది ఇక్కడి నుంచి దరఖాస్తు చేశారు.నాకు టికెట్ కేటాయించిన నాటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క నాయకుడు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ మాట్లాడలేదు.వారందరూ కూడా ప్రచారానికి వస్తారని నమ్మకం నాకుంది .అందరూ ఐక్యంగా ఉండి పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తారని నా నమ్మకం.కొంతమంది మా పార్టీ నాయకులను లొంగదీసుకునేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు.అయిన మా క్యాడర్,లీడర్లు చెక్కు చెదరరని నా భావన.

చివరగా ఆలేరు ప్రజలకు మీరు ఏం చెప్పాలనుకుంటున్నారు?

ఆలేరు ప్రజలకు నాది ఒకటే మనవి.ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు రెండుసార్లు అవకాశం ఇచ్చారు. గత నాలుగేళ్లగా నా సొంత ఫౌండేషన్ ద్వారా కోట్ల రూపాయలతో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గ్రామాల్లో వాటర్ ప్లాంట్ల తో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాను. నాలాంటి వ్యక్తి కి ప్రభుత్వ సహకారం ఉంటే మరింత ముందుకు పోయి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ నుండి నాకు అవకాశం వచ్చింది ,ఆదరించి ,ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి మీకు సేవ చేసేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని వేడుకుంటున్నాను.

ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల పోలింగ్ అనంతరం ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తిప్పర్తి మండలంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అనిశెట్టి దుప్పలపల్లిలోని గోదాంలో అరు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్కు ఏర్పాట్లను కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. కౌంటింగ్ హాల్ లు,స్ట్రాంగ్ రూం లు, జరుగుతున్న పార్టిషన్ పనులు పరిశీలించారు. మీడియా సెంటర్ ఏర్పాటు పై సూచనలు చేశారు. కౌంటింగ్ హాల్ లో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాటు,విద్యుత్ సౌకర్యం, తాగు నీరు, టాయిలెట్లు, ఇంటర్ నెట్, టెలిఫోన్, ఫాక్స్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ రవి, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెవి. రమణా చారి, పంచాయతీ రాజ్ ఎస్ఈ తిరుపతయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి.శ్రీనివాసులు, పౌర సరఫరాల శాఖ డియం నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్ర మోహన్, డిఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో ప్రొసిడింగ్ అధికారుల పాత్ర కీలకం

నవతెలంగాణ-తుంగతుర్తి



ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో ప్రొసిడింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట్రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో మాస్టర్ ట్రైనర్లతో ప్రొసిడింగ్ అధికారులు సెక్టోరియల్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.సెక్టోరియల్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్కేంద్రాల్లో బ్యాలెట్లు యూనిట్ కంట్రోల్ పీవీ ప్లాట్లను పోలింగ్కేంద్రాల్లో అమర్చడం, మాక్పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రొసిడింగ్ ఆఫీసర్లకు ఇచ్చే హ్యాండ్ బుక్లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి తెలుసుకోవాలన్నారు.ఎన్నికల రోజు సిబ్బందికి తగు సూచనలు చేయాలన్నారు. ఎన్నికల ముందు రోజు సామగ్రి పంపిణీ సిబ్బంది తరలింపు తదితర వాటిపై తహసీల్దార్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా కృషి చేయాలన్నారు.ఏమైనా సందేహాలు ఉంటే పైఅధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల ముందు రోజే పోలింగ్కేంద్రానికి చేరుకోవాలని ఉదయం 5:30 గంటల నుండి పోలింగ్ నిర్వహించాలన్నారు.కంట్రోల్ యూనిట్ ద్వారా ఉదయం ఏడు గంటలకు పోలింగ్ నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు.శిక్షణ పొందిన రోజు నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రొసిడింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. మేరకు ప్రొసిడింగ్ అధికారులకు ఫామ్ 12 ఫారం ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకొని ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.ఈ సమావేశంలో తుంగతుర్తి తహసీల్దార్ యాదగిరిరెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, డీటీ హరిశ్చంద్ర ప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి ప్రియదర్శిని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మహిళా కన్వీనర్ మర్రి శోభ, చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, గ్యార శేఖర్, సైదులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ పై ఇరుక్కుపోయిన ట్రాక్టర్.. పల్నాడు ఎక్స్‌ప్రెస్ కు తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-మాడుగులపల్లి



మాడులపల్లి మండలంలోని చెరువుపల్లి వద్ద రైల్వే ట్రాక్ పై ట్రాక్టర్ ఇరుక్కపోయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మాడుగులపల్లి కి చెందిన సంపంగి చెన్నయ్య ట్రాక్టర్ కట్టెలు వేసుకోస్తూ ఉండగా కుక్కడానికి చెరువుపల్లికి మధ్యన నెంబర్ గల పోల్ వద్ద ఇరుక్కుపోయింది. దీనితో గుంటూరు నుండి హైదరాబాద్ వెళుతున్న పల్నాడు ఎక్ప్రెస్ కు పెను ప్రమాదం తప్పినట్టుగా రైల్వే అధికారి జి.పవన్ కుమార్ తెలిపారు. రైల్వే అధికారులకు స్థానిక పోలీసుల ద్వారా సమాచారం అందడంతో పల్నాడు రైలును కుక్కడం స్టేషన్ వద్ద ఆపారు. ఇరుక్కుపోయిన ట్రాక్టర్ను జెసిబి ద్వారా బయటకు తీసి పల్నాడు ఎక్స్‌ప్రెస్‌కు అడ్డు తొలగించగా రైలు హైదరాబాద్ వైపు వెళ్లిపోయిన అనంతరం సంపంగి చెన్నయ్య కు చెందిన ట్రాక్టర్‌ను సీజ్ చేసి సెక్షన్ 154,174 రైల్వే యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లుగా మిర్యాలగూడ రైల్వే ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

సమస్యల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోళ్లు వేగంగా నిర్వహించేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో ధాన్యం కొనుగోళ్ల గురించి నియమించబడిన మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆయన సమావేశమై ధాన్యం కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం వారు చేపట్టవలసి పనులపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ప్యాక్స్, ఐకెపి, వ్యవసాయ శాఖ ద్వారా మొత్తం 312 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకోసం మిల్లర్లను, రవాణా కాంట్రాక్టర్లను సిద్ధం చేయడం జరిగిందని, రైతుల నుండి 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. తరుచూ కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని, కొనుగోళ్లు తక్కువ ఉన్న కేంద్రాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ఒపిఎంఎస్ లో ఏరోజు కొనుగోళ్లు ఆ రోజే డాటా ఎంట్రీ చేయాలని, తద్వారా రైతులకు వెంటనే డబ్బులు వారి ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి జగన్నాధరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిప్యూటీ సిఇఓ శ్రీనివాసరావు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, ఎస్ సి కార్పోరేషన్ ఇడి శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా లేబర్ ఆఫీసర్ మొయినుద్దీన్‌లు పాల్గొన్నారు.

c m y k

నియంతృత్వ బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

నవతెలంగాణ-నాగారం

నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక కన్వీనర్ ఆకునూరి మురళి అన్నారు శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బస్సుయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిరుద్యోగులతో పేపర్ లీకేజీ చేసి చెలగాటమాడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, అధిక ధరలు పెంచుతూ సామాన్య ప్రజలను నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు వినాయక రెడ్డి,లక్ష్మీనారాయణ, గోవర్ధన్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేబీ.చలపతిరావు,నాయకులు డేవిడ్‌కుమార్,గంటనాగయ్య, సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలబోయిన కిరణ్‌కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్

నవతెలంగాణ-నేరేడుచర్ల

రైతుల వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్లలో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆదేశానుసారం పట్టణంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు నిలిపివేయాలన్న ఉత్తమ్ వ్యాఖ్యలకు నిరసనగా, రైతుబంధును, దళితబంధును, ఆసరా పెన్షన్లు, వివిధ సంక్షేమ పథకాలు నిలిపివేయాలంటూ, ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాసినందుకు నిరసనగా ధర్నా, మండల,పట్టణ పార్టీల ఆధ్వర్యంలో (రాస్తారోకో) నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, వైస్ఎంపీపీ తాళ్లూరి లక్ష్మీనారాయణ, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు యల్లబోయిన లింగయ్యయాదవ్, చిత్తలూరు సైదులు, పీఏసీఎస్ చైర్మెన్ అనంత శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ వైస్‌చైర్మెన్ సోమగాని మురళి, నియోజకవర్గ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, కల్లూరు గ్రామసర్పంచ్ వల్లెపంగు నాగరాజు, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి,



మండల ఉపాధ్యక్షులు ఆకుల జగతయ్యగౌడ్, పిన్నపురెడ్డి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నందిపాటి హిందూజ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య , బుడిగ చంద్రయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ సంక్షేమ అభివృద్ధి పథకాలపై గడపగడపకు ప్రచారం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ప్రజలకు కేసీఆర్ పాలన శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని గానుగుబండ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు.నియోజకవర్గఅభివృద్ధి జరగాలంటే నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలపై కృషి చేస్తున్న గాదరి కిశోర్‌కుమార్‌కు ఓటు వేయాలని సూచించారు. అలాగే ఈనెల 29న తిరుమలగిరిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలెపాక పరమేష్, మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకులు గుండగాని దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గుండగాని శ్రీనివాస్, కంచర్ల కుశలవరెడ్డి, ప్రవీణ్, వీరన్న, యాదగిరి, వార్డుసభ్యులు సూర్యప్రకాష్, చంద్రయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మూడుతులాల బంగారు నెక్లెస్, రూ.20 వేల నగదు అపహరణ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మూడు తులాల బంగారు నెక్లెస్, 20వేల నగదు అపహరణకు గురైన సంఘటన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు నరసయ్యగూడెంలో శుక్రవారం చోటుచేసుకుంది. నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం..నర్సయ్యగూడెంకు చెందిన పెద్ది అప్పిరెడ్డి భార్య కనకమ్మ ఈనెల 23న ఇంటికి తాళం వేసి రామగిరిలో ఉంటున్న తన చిన్న కూతురు ఇంటికి దసరా పండుగకు వెళ్లారు. ఈ క్రమంలో తిరిగి శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తాళాలు పగలగొట్టిన విషయం,ఇంటిలోని వస్తువులు, బీరువాలోని వస్తువులు చిందరవందరగా పడినట్టు తెలుసుకొని వెంటనే పోలీసు వారికి సమాచారం అందించారు.బాధితుడు పెద్ది అప్పిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం అక్టోబర్ నెల 29న తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కేసీఆర్ సభకు గ్రామాలు మండలాలు, మున్సిపాలిటీలో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి, బీఆర్ఎస్ ,నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అక్టోబర్ 29 ఆదివారం కేసీఆర్ సభకు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.



ల్యాబ్ టెక్నీషియన్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలో పీహెచ్‌సీలో గ్రేడ్2 ల్యాబ్ టెక్నీషియన్‌గా 19 నెలలు పనిచేసి డిప్యూటేషన్ మీద బదిలీపై వెళ్లిన సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.సత్యనారాయణ ల్యాబ్ టెక్నీషియన్‌గా 19 నెలలో కేవలం 8 నెలలు విధులకు హాజరై 19 నెలలకు కొంతమంది సహకారంతో జీతం పొందాడన్నారు.11 నెలలకు సుమారు రూ.10 లక్షల ప్రజాధనాన్ని లూటీ చేసిన అతనిపై అతనికి సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.సమగ్ర విచారణ జరిపి ప్రజాధనాన్ని రాబట్టాలన్నారు.



జగదీశ్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తాం

నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడిస్తామని, జగదీశ్‌రెడ్డిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు పుట్ట గురువేందర్, బీఆర్ఎస్ యూత్ మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని చివ్వెంల, మొగ్గయ్యగూడెం గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో 2023 ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ సూర్యాపేట నియోజకవర్గంలో జగదీశ్‌రెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ-చింతలపాలెం

తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ బీఆర్ఎస్ మండల నాయకులు ఎంపీ కెప్టెన్ ఉత్తంకుమార్‌రెడ్డిపై చేసిన తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి నవంబర్ 3 వ తారీకు లోపు దళితులకు, రైతులకు, పేద కుటుంబాలకు రావాల్సిన దళిత బంధు, రైతుబంధు,కళ్యాణలక్ష్మి,గృహలక్ష్మి వంటి పథకాల లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే చెల్లింపులు చేయాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరేందర్‌రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్, వెంకటరెడ్డి, సంతోష్ ఒడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను సాగనంపుదాం

నవతెలంగాణ-నేరేడుచర్ల

బీజేపీ, బీఆర్ఎస్‌లను సాగనంపుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శుక్రవారం పార్టీ మండల ప్రజాసంఘాల మండల స్థాయి అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రానున్న రోజుల్లో దేశ సమగ్రతను ,సమైక్యతను విఘాతం కలిగించే బీజేపీని, బీఆర్ఎస్‌లను గద్దెదింపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాల శ్రీను, రావుల సత్యం, కత్తి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనలో మోసపోకండి

నవతెలంగాణ-అర్వపల్లి

అవినీతి పాలనలో మోసపోకండని, ఓటు మన ప్రాథమిక హక్కు మన భవిష్యత్‌ను నిర్ణయించే ఆయుధమని మాజీ ఐఏఎస్ అధికారి టీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ రెడ్డి అన్నారు. జాగో మేలుకో రథ చైతన్య యాత్ర మండలానికి చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు వేసేటప్పుడు ఆలోచించాలని బీఆర్ఎస్ మూలంగా జరగలేదని, కేజీ టు పీజీ నాన్న ప్రభుత్వ విద్యను అందించలేదన్నారు.నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయలేదని ఆరోపించారు. కాళేశ్వరం జలాలతో ప్రజలను మోసం చేస్తున్నారని కాబట్టి ప్రజలు ఓటు వేసేటప్పుడు నోటుబుద్యానికి కులానికి మతానికి లోబడకుండా ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఆకునూరి మురళి కిరణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, గంటా నాగయ్య, అన్వేష్,చలపతిరావు, న్యూ డెమోక్రసీ డేవిడ్ కుమార్, పోలబోయిన కిరణ్‌కుమార్, బీఎస్పీ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు .

ఉత్తమ్‌పై, కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం సిగ్గుచేటు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నల్లగొండపార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై, కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం సిగ్గుచేటని కాంగ్రెస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు కొనతం వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సోమవారం గ్రామంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల ఢిల్లీలోని ఎలక్షన్ కమిషనర్‌ను కలిసిన ఉత్తంకుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వచ్చే నవంబర్ 3 నుండి ప్రభుత్వం అధికారంలో ఉండదు కాబట్టి నవంబర్ రెండు లోపే నిధులు విడుదల చేసి లబ్దిదారులకు ఇవ్వాలే తప్ప ప్రభుత్వ పథకాలను ఆపివేయాలని ఎక్కడ మాట్లాడలేదన్నారు.కేవలం బీఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో, రోజురోజుకు కాంగ్రెస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఉత్తంకుమార్‌రెడ్డి మాటలను వక్రీకరించి విష ప్రచారం చేస్తుండడం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు బచ్చలకూరి ప్రకాష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్,నాయకులు సత్తార్, మామిడి శ్రీను, భుజంగరావు, జయమ్మ, సామేలు, పకీర్, మహమ్మద్, పెండెం వెంకన్న, వెంకటేశ్వర్లు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఐక్యవేదిక సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చింతలపాలెం

ఈనెల 29న జరిగే హుజూర్‌నగర్‌లో జరిగే తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభను విజయవంతం చేయాలని మలిదశ ఉద్యమకారులు నగేష్ రాథోడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక సభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వేములూరి రంగాచారి, అడ్వకేట్ నగేష్ రాథోడ్, దొడ్డ నర్సింహారావు, చిలక రాజు అజయ్, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, షేక్ గులాం హుస్సేన్, శ్రీకాంత్, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, నాయకులు అమరబోయిన శ్రీనివాస్, షేక్ మతీన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు

జనగర్జన సభకు బయల్దేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-నాగారం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం తలపెట్టిన బీజేపీ జనగర్జన సభకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు.తరలిన వారిలో జిల్లా నాయకులు దేశగాని నర్సయ్య, శాగంటి వీరభద్రయ్య శాగంటి సత్తయ్య మల్లెపాక ఎలేందర్ శోభ గెండెల ఉప్పలయ్య సోమశేఖర్ దశరథ గోపి శేఖర్ లింగయ్య సతీష్ ఉన్నారు.

మన భవిష్యత్‌ను నిర్ణయించే ఆయుధం ఓటు మాత్రమే

నవతెలంగాణ-తుంగతుర్తి

కేసీఆర్ అవినీతి నియంతృత్వ దోపిడీ పాలనను అంతమొందించడానికి ప్రతిఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలో ఓటుహక్కు మన ప్రాథమిక హక్కు అని అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ మేరకు ఏఒక్కరూ మద్యానికి, నోటుకు, కుల మతానికి లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకుండా మళ్లీ ఎన్నికలకు సిద్ధమయ్యాయని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర పాలనంతా కేసీఆర్ కబంధహస్తాల్లో ఉందని, ఉద్యోగాలు ఇవ్వక ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు.పోటీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు చాలా ఉన్నాయన్నారు.



నవతెలంగాణ

డాక్టర్ రంగయ్యను ఓటు అడిగిన మన్విత రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి మున్సిపాలిటీ లోని 21, 24 వార్డులలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కుమార్తె మన్విత రెడ్డి తన తండ్రిని మూడవసారీ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వార్డులకు సంబంధించిన అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంభం అనిల్ పేరు ఖరారు

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ పార్టీ శనివారం విడుదల చేసిన అభ్యర్థుల లిస్టులో భువనగిరి స్థానానికి కుంభం అనిల్ కుమార్ పేరును ఖరారు చేసింది. దీంతో కార్యకర్తలు ఆనందం వ్యక్తపరిచారు. ఇప్పటికే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శరవేగంగా అన్ని మండలాల్లో కాంగ్రెస్ గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు కూతురు కీర్తి రెడ్డి, ,కొడుకు ప్రచారంలో నిమగ్నమయ్యారు.

కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రేపు(29న) ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరు నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంపిటిసి జుకాంటి అనురాధ అనిల్ అన్నారు. ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమావేశం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి ఇంఛార్జి, శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ,ఎలగందుల.వెంకటేష్, ఉపసర్పంచ్ నిల. రమన్న , వార్డ్మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-బొమ్మలరామారం



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య. సమక్షంలో మండలంలోని పిల్లిగుండ్ల తండా గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఅరెస్ పార్టీ కి సంబంధించిన ముఖ్యనేతలు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ లోకి చేరడంతో బిఅరెస్ పార్టీ గుండెల్లో గుబులు మొదలైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోస్తేనే ప్రతి గ్రామంలో మార్పు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీస్ చైర్మన్ మొకుమధుసుదన్ రెడ్డి, మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణా,మండల నాయకులు ఈదులకంటి దయాకర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దెశెట్టి చంద్ర శేఖర్, మండల యువజన నాయకులు ధీరావత్ రామదాస్, పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు పాల్గొన్నారు.

పారుపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని పారుపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మళ్లీ సునీత అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప రామచంద్రారెడ్డి ఎంపీటీసీ కవిత తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ కందుకూరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, గొంగుడి యువసేన అధ్యక్షులు అస్గర్, మోత్కుపల్లి నవీన్ జే.జానకి రాములు, రసమల్ల మహేందర్, భూపతి బాలరాజు శ్రవణ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎస్ మొబైల్ యాప్

నవతెలంగాణ-భువనగిరి

రైల్వే నూతనంగా యుటిఎస్ మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు బుకింగ్ క్లర్క్ రత్నాన్ని కుమార్ తెలిపారు. శనివారం యుటిఎస్ మొబైల్ యాప్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రయానికులు టికెట్స్‌ను నేరుగా తీసుకోవచ్చు అన్నారు. గూగుల్ పేటీఎం క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించవచ్చున్నారు. యుటిఎస్ యాప్ జనరల్ సాధారణ టికెట్లు, మంత్లీ, సీజనల్ పాసులు, ప్లాట్ ఫామ్ టికెట్స్ పొందవచ్చు అని తెలిపారు.

కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రకార్యదర్శిగా బాలరాజ్

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ సేవాదళ్ ఆల్ఇండియా ప్రసిడెంట్ లాల్‌జి దేశయ్ తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మద్దెల జితేందర్‌లు రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా పిట్టల బాలరాజ్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సన్మానం చేసిన నాయకులు పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, వాడిచ్చెర్ల కృష్ణ యాదవ్, మాజీ కో ఆపషన్ మెంబర్ సయ్యద్ ముల్తనీషా, తాడూరి నర్సింహా, సేవాదళ్ టౌన్ ప్రసిడెంట్ డాకూరి ప్రకాష్, జంగిటి వినోద్ కుమార్, గుర్రాల శ్రీనివాస్, గుర్రం శ్రీను నర్సింహా కాలేరు వినోద్ పార్వతి మల్లేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

దళితులను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు ఈతాప రాములు అన్నారు. తొమ్మిదేండ్లుగా ఏ హామీ అమలు చేయకుండా కొత్తహామీలు ప్రకటించడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కేసీఆర్ నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేయాలని, ఓటు అనే ఆయుధంతో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

సీఎం సభకు పటిష్ట బందోబస్తు

- అడిషనల్ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 29వ తేదీన ఆలేరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టినట్లు అడిషనల్ సీపీ తరుణ్ జోషి అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం బహిరంగ సభ స్థలాన్ని ఆయన హాజరై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ, ట్రాఫిక్ శాఖ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని అన్ని మార్గాలలో వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేయడంతో, ఎన్నికల నియమ నిబంధనలు పాటించేలా చూడడం జరుగుతుందన్నారు. సభాస్థలం వరకు వాహనాలు అనుమతించబడమన్నారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో డీసీపీ రాజేశ్వరరావు, అడిషినల్ డిసిపి రవికుమార్, ఏసీపి



శివరాంరెడ్డి, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రవి, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, సిఐ. సురేందర్ రెడ్డి, ఆలేరు ఎస్సై జి.వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో కేటీఆర్ పిలుపుమేరకు రైతులకు ఇచ్చే రైతుబంధు, దళితులకు ఇచ్చే దళిత బందును నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేయగా, ఫిర్యాదుకు వ్యతిరేకంగా శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మరపు సురేష్, సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు ఓరుగంటి రమేష్, కోట గోవర్ధన్, గంజి సందీప్, పండుగ కిరణ్, రాంపల్లి అరుణ్ కుమార్, సోమన్న నగేష్, ఎస్ కే యాకూబ్, బొమ్మరపు బాలరాజ్ వెంకటేష్, బిట్యూరి లక్ష్మణ్, బీట్యూరి బాలరాజ్ ఓరుగంటి హరికృష్ణ, రాంపల్లి మల్లేష్, ఎస్.కె అహ్మద్, ఉడుత రాజు బషీర్, సోమల మహేష్, బిక్షపతి , బొమ్మరపు నవీన్ పల్లెపాటి సాయికుమార్ బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అలాగే కునూరు గ్రామంలో బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మని దహనం చేసినట్టుతెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, చందుపట్ల బ్యాంక్ మాజీ చైర్మన్ బాల్గురి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్, మాజీ సర్పంచ్ డొకె బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేష్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, మదర్ డైరీ చైర్మన్ నుచు మల్లేష్, వార్డు మెంబెర్ భూషిగంపల స్వరూప శ్రీనివాస్, కోప్షన్ సభ్యులు వడి కర్ణాకర్, బుగ్గ శంకర్ గుండ్ల రాములు, దొమ్మాట లక్ష్మయ్య,గ్రామశాఖ ఉపాధ్యక్షులు గుండ్ల రాము నుచ్చు సాయి యాదవ్, బుగ్గ కనకరాజు బుగ్గ ప్రదీప్, బుగ్గ అరవింద్, నుచు నారాయణ, భాషా, దుర్గేష్, వడి బాల లింగం పాల్గొన్నారు.

బండసోమరం, వీరవెల్లిగ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల బ్యాంకు మాజీ చైర్మెన్ బల్గురి మధుసూధన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, మండల రైతు కన్వీనర్ కంచి మల్లయ్య, రేగు వెంకటేష్, జంగయ్య యాదవ్, కునూర్ సర్పంచ్ అంకర్ల మురళి,ఆయా గ్రామశాఖ అధ్యక్షుల అశోక్,పాశం మహేష్,రేపాక యాదగిరి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సర్నేనిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ రూపని గంగయ్య, సీనియర్ నాయకులు రూపని సంగయ్య లు శుక్రవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మండలంలోని వెల్లంకి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా పున్న వెంకటేష్, సర్నేనిగూడెం గ్రామ అధ్యక్షులుగా నర్ర నర్సింహ లను ఎన్నుకున్నారు వారిని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభినందించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, కర్రె రమేష్ ఉన్నారు.



ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 29న ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో జరిగే సీఎం కేసిఆర్ సభలో, ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా సీఎం ప్రకటించాలని, లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్, పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలేరులోని షాదీకానా వైఎస్ ఎన్ పంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఆర్.జనార్ధన్, చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, ఎండీ సలీం, ఖుర్షీద్ పాషా, కామిటికారి అశోక్, బాంబే రవి, బేజాడి కుమార్, తుంగ కుమార్, గ్యార నరేష్, పంగ రవి, అంజి బాబు, కిష్టయ్య, ఆంజనేయులు, చంద్రయ్య, మంకయ్య పాల్గొన్నారు.

'మహిళా ఉద్యోగినిపై కేసులతో వేదింపులు తగదు'

నవతెలంగాణ-ఆలేర్ టౌన్

ఆలేరు ఐసీడీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న గ్రేడ్ వన్ అధికారి సూర్యకళపై ఆలేరు ఎమ్మెల్యే భర్త గొంగిడి మహేందర్ రెడ్డి అక్రమ కేసులు బనాయించి వేధించడం తగదని ఇప్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్థన్, ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యులు చెక్క వెంకటేష్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కో కన్వీనర్, ఎండీ సలీంలు ఆరోపించారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బాల్య వివాహాన్ని అడ్డుకున్నందుకు గానూ సూర్యకళపై కక్ష సాధింపుతో అక్రమ కేసులు నమోదు చేయడం తగదన్నారు. వెంటనే కేసును ఉపసంహరించుకోవాలన్నారు.

తాజ్‌పూర్‌లో కుంభంకు ఘన స్వాగతం

నవతెలంగాణ-భువనగిరి

మండలంలోని తాజ్పూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఓరుగంటి ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఓరుగంటి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి నాగయ్య గౌడ్, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొమ్మరపు కొండల్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి విట్టల్ గౌడ్, రాజు, ముస్లిం నాయకులు మహబూబ్, రఫీ, సీనియర్ నాయకులు పల్లెకాడి చంద్ర నరసయ్య, చంద్ర గాని మల్లేశం, భోగిని గోపయ్య, కడపల శేఖర్, పల్లికాడి లింగం, రాంపల్లి ప్రదీప్ గౌడ్ తో పాటుగా 30 మంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను గెలిపిస్తాయి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచార యాత్రలో భాగంగా శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని వడత్య తండా, ఘాజీ నగర్, చింతచెట్టు తండా, కోల్మంతలపాడు రాముని గుండ్ల తండా, కొత్త బావి, కేశ్య తండా, గుర్రపు తండా, చెన్నారం తదితర గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. జరగబోయే ఎన్నికల్లోరాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే బిల్యా నాయక్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, లక్కీ దాస్ నాయక్,ఆయా గ్రామాల



బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలి

నవతెలంగాణ-చండూరు

నిర్మాణం,పోరాటాలతో పాలకులు అవలంభిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) మండల అధ్యక్ష, కార్యదర్శి సాయి , గడ్డం నవీన్ పిలుపునిచ్చారు.ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణంలో మాధగోని నరసన్న భవన్ లో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 29 ,30 ల లో హైదరాబాద్ లో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో శివ, శంకర్, పల్లె చరణ్, స్వామి,సామి,మోహన్,వినయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నరసింహ ముదిరాజ్

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా చండూరు మున్సిపాలిటీకి చెందిన గండూరి నరసింహ ముదిరాజ్ ఎన్నిక అయ్యారు. నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సద్గుణరావు కి నాయొక్క కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నాయందు బాధ్యతగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి సంగ్రామ్ పాల్గొన్నారు.

తైక్వాండో ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జోనా కాలేజ్ విద్యార్థి

నవతెలంగాణ -నకిరేకల్

మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో నిర్వహిస్తున్న యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ మీట్ టోర్నమెంట్ తైక్వాండో ఆటలో కట్టంగూర్ మండలం అయిటిపాముల శివారులోని జోనా కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థి సాయి ఫైనల్ ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడని ఆ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈసందర్భంగా సాయిని కళాశాల యాజమాన్యం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఆటలలో మా కళాశాల విద్యార్థులు పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కళాశాల తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నీటి సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మిషన్ భగీరథ నీటి సరఫరా కనెక్షన్ ఇచ్చినప్పటి నుండి నీటి సరఫరా కాకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇంటి పక్కనే ఉన్న డిఎల్ పైప్ కు కనెక్షన్ ఇప్పించి నీటి సమస్యను పరిష్కరించాలని నల్లగొండ పట్టణం 15వ వార్డుకు చెందిన దొడ్డి కమలమ్మ, దొడ్డి దేవదాసు మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణ చారిని కోరారు. శుక్రవారం నీటిసమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ రెండు సంవత్సరాలు గా నీటి సమస్యతో బాధపడుతున్న తమకు డి ఎల్ పైపుకు కనెక్షన్ ఇచ్చి నీటి సమస్య కు పరిష్కారం చూపాలని కోరారు.

వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ దంపతులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధరరావు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశమును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. వారి వెంట నకిరేకల్, కేతపల్లి మండలాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, చేనేత, గీత కార్మికులకు అందించే ఆసరా పింఛన్లను నేటి నుండి నవంబర్ రెండవ తేదీ వరకు పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఓ పిడి కాలిందిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూచించిన తేదీల్లోగా పింఛన్దారులు సంబంధిత తపాల శాఖ ద్వారా పింఛన్లను పొందాలని తెలిపారు.



సేవకుడిగా వస్తున్న అసెంబ్లీకి పంపండి

- బహుజనులకు సేవ చేయాలనే ముందుకు

- ఏఐఎఫ్‌బి అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి మీలో ఒక్కడిగా మీ ఇంటి కుటుంబ సభ్యుడిగా వస్తున్నా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ పొనుగోడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కనగల్లు మండలం పొనుగోడు గ్రామంలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించి సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనేక అవమానాలను ఎదుర్కొని నా బహుజన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు వచ్చానని అన్నారు. నల్లగొండ నియోజక వర్గం లో ఒకటి రెండు కులాలు మాత్రమే సేవ పేరుతో ఏళ్ల తరబడి దోచుకొని తింటున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అక్రమ ఆస్తులు కూడా పెట్టుకోవడమే ధ్యేయంగా పోటీ చేస్తున్న ఆధిపత్య వర్గాలకు ఈ ఎన్నికలల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. నన్ను గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటానని, పేద ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటానని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్, బారాసాలకు చెందిన నాయకులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు.

ట్రాఫిక్ మళ్లింపు కు సహకరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నవంబర్ 3నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నందున పట్టణ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలకు ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ వెంకటగిరి లు కోరారు. శుక్రవారం పట్టణంలోని ఈదులగూడ కాలనీలో ట్రాఫిక్ మళ్లింపు తీరును పరిశీలించి మాట్లాడారు. నామినేషన్ల స్వీకరించే క్రమంలో దరఖాస్తు దారులకు ఇబ్బంది కలగకుండా ఆర్డీవో కార్యాలయం పరిధిలో వంద మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అన్నారు. అదేవిదంగా పది రోజుల పాటు ఈదులగూడ చౌరస్తా నుంచి పట్టణంలోకి భారీ వాహనాలకు అనుమతి ఉండదన్నారు. ప్రజలు ట్రాఫిక్ మళ్లింపుకు సహకరించాలని కోరారు. సమావేశంలో సీఐ లు రాఘవేంద్ర, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసమాజ్ మండల కమిటీ కన్వీనర్‌గా అశోక్

నవతెలంగాణ-రామన్నపేట

ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా పందుల నరేందర్ ను శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు నల్ల నరేందర్ మహారాజ్ జిల్లా కన్వీనర్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యాతాకుల ఎంకన్న ఆధ్వర్యంలో కన్వీనర్లుగా మేడి మల్లేష్, నరసింహ మహారాజ్, ట్రెజరర్ గా నరేందర్, కమిటీ మెంబర్లుగా నాగరాజు మహారాజ్, వెంకటేష్, శ్రీరాములు, నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం ధర్మసమాజ్ పార్టీ పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బాలునాయక్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేనావత్‌బాలునాయక్‌కు టికెట్ కేటాయించడంపట్ల శుక్రవారం పట్టణంలోని చౌరస్తా వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, ఎంపీటీసీ రాణిరాజు, జగన్‌నాయక్, మంగ్యానాయక్, సర్పంచ్ ఇస్లావత్‌నాయక్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, వసకుల బక్కలయ్య, కైసర్‌ఖాన్, సుధాకర్, సేవానాయక్, ఖదీర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో వివిధ కారణాలతో మృతి చెందిన రెండు కుటుంబాలకు నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు రూ.40 వేల ఆర్థిక సహాయం చేశారు. 12వ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మాతంగి ఈదయ్య అనే వ్యక్తి మృతి చెందగా శుక్రవారం ఈదయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా 18వ వార్డులో మెండే రవి అనే వ్యక్తి గుండెపోటుతో మృతిచెందగా ప్రార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు రూ.20 వేల సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మామిడి కార్తీక్, 18వ వార్డు కౌన్సిలర్ గడిగా హిమబిందు శ్రీనివాస్, మాతంగి రాకేష్,ఎర్ర వెంకట్, మాతంగి ప్రేమ్ తదితరులు ఉన్నారు.

రాజాపేట : రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో దార్ల బాల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి తెలంగాణ యువసేన ఆధ్వర్యంలో 50 కిలో బియ్యం ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుకూరి నరేష్, మోత్కుపల్లి నవీన్, శ్రవణ్ కుమార్ రెడ్డి, రాస మల్ల మహేందర్, వంశీ,ఎడ్ల శరత్ , ఉదయ్, ప్రశాంత్, కరుణాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : వలిగొండ ఆవాస మల్లెపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు పబ్బాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం ఆయన కుటుంబానికి సంఘం తరపున రూ.20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాధారపు మల్లేశం సింగారం వెంకటేశం మాల్గా కుమార్ పోలేపాక శంకర్ మల్కా బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

గుట్టపై టీడీపీ నాయకుల ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని త్వరలో బెయిల్ మంజూరై కడిగిన ముత్యంలా బయటికి రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ నాయకులు శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి కొండపై శుక్రవారం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పోలేటి బ్యూరో మెంబరు బక్కిని నర్సింహులు జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నరసింహారెడ్డి జాతీయ ఉపాధ్యక్షులు సిల్వేరు కాశీనాథం రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్ భువనగిరి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు కుందారపు కృష్ణ చారి మల్కాజ్గిరి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్ ఆలేరు కోఆర్డినేటర్ రేగు బాల నర్సయ్య మూటకొండూరు మండల పార్టీ అధ్యక్షులు అనంతల నరసింహారెడ్డి యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ బొమ్మల రామారం మండల పార్టీ అధ్యక్షులు శాగంటి బాల నరసయ్య తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్ ,గుండాల మండల పార్టీ అధ్యక్షులు పోలాస్ వెంకన్న, రాజపేట మండల పార్టీ కన్వీనర్ శీలం శ్రీనివాస్ రెడ్డి, యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ ,మోటకొండూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజయ్య గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ఒద్దిగల బిక్షపతి, భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూంలకు కరెంటు సరఫరా ఇవ్వాలి

• బీఎస్పీ మునుగోడు ఇన్‌చార్జి శంకరాచారి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేలు గ్రామంలోని డబల్ బెడ్‌రూమ్ ఇండ్లకు వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని బీఎస్పి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి ఆందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సర్వేలు గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఏర్పుల అర్జున్, ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సింహ, మాజీ సర్పంచ్ ఈసం సోమేష్, లక్ష్మీనరసింహ నేత, గ్రామ అధ్యక్షులు ఈశం నవీన్, చిరగొని మహేష్ యాదవ్, యర్పుల క్రాంతి పాల్గొన్నారు.

